# July-2026

## Collector Releases El Niño Advisory to Help Farmers Minimise Losses

DECCAN FREEDOM NEWS
Tirupati




District Collector Dr. S. Venkateswar released the publication titled "Impact of El Niño on Agriculture and Allied Sectors – Advisory for Farmers", prepared by RASS–Krishi Vigyan Kendra (KVK), Tirupati, during a review meeting with representatives of Farmer Producer Organizations (FPOs) held at the District Collectorate. The meeting reviewed the performance of FPOs, value addition, branding, marketing, and services being provided to farmers across the district.

Addressing the gathering, the Collector said that according to seasonal forecasts issued by the India Meteorological Department, prevailing El Niño conditions are likely to bring higher temperatures and below-normal rainfall during the upcoming Kharif season. He advised farmers to adopt water conservation practices, cultivate short-duration crop varieties, promote green manure crops, reduce the use of chemical fertilizers, and implement Pre-Monsoon Dry Sowing (PMDS) wherever feasible.

Dr. Venkateswar urged farmers to follow the recommendations of agricultural scientists and officials on crop management, horticulture, livestock, and poultry to minimise the impact of adverse weather conditions. He also directed agricultural officers and scientists to conduct extensive awareness programmes at the village level and encourage farmers to adopt the scientific practices outlined in the publication to reduce crop losses and improve resilience.

The programme was attended by Dr. S. Srinivasulu, Senior Scientist and Head of RASS–Krishi Vigyan Kendra, Tirupati, District Agriculture Officer Prasad Rao, Assistant Director of Agriculture Shailaja, Assistant Director of Agriculture Dhananjaya Reddy, representatives of Farmer Producer Organizations, agricultural officials, and other dignitaries.

## ఏడాది పొడవునా సాగుతో అధిక దిగుబడులు

### ఏటిఎం ఎం.భార్గవి, రాస్ కెవికె శాస్త్రవేత్త అనిల్‌కుమార్



**చంద్రగిరి, జూలై 9 ప్రభాతవార్త:**
ఏడాది పొడవునా (365 రోజులు) వ్యవసాయ సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏటిఎం ఎం.భార్గవి, రాస్ కెవికె శాస్త్రవేత్త అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని శానంబట్లలో గురువారం వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు 365 రోజులు పంటల సాగు ద్వారా నేల, నీరు, సూక్ష్మజీవుల సంరక్షణ అనే అంశాలపై రెండు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పొడవునా సాగు చేయడం వలన నేల సారవంతం పెరగడం, నేలలో తేమ నిల్వవుండటం, నీటి వినియోగం సామర్థ్యం మెరుగు పడటం, నేలలోని సూక్ష్మజీవుల సంఖ్య, క్రియాశీలత పెరిగి పంటల దిగుబడులు మెరుగుపడతాయన్నారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంపై ఏపిసిఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ శ్రీదేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆత్మ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి

## మట్టి నమూనాల సేకరణపై అవగాహన



**అవగాహన కల్పిస్తున్న పుష్పాంజలి**

**బుచ్చినాయుడుకండ్రిగ:** మండలంలోని కనమనంబేడులోని ఏకలవ్య మోడల్ గురుకులం, బుచ్చినాయుడుకండ్రిగలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఆత్మ చిత్తూరు వారి ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయాధికారిణి పుష్పాంజలి మాట్లాడుతూ.. భూసార పరీక్షలు చేపట్టి పరీక్షల ఆధారంగా పంటలను సాగుచేస్తే దిగుబడి పెరుగుతుందని తెలిపారు. మట్టి నమూనాల సేకరణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షణుగ్మం, ఎఫ్‌టీసీ ఏఓ శ్రీనివాసులు, ఏఈఓ రేవతి, ప్రిన్సిపల్ ధర్మేంద్రకుమార్‌సింగ్, ప్రధానోపాధ్యాయులు రమణయ్య పాల్గొన్నారు.

సాక్షి

## నేడు రాస్‌లో జాతీయ మామిడి దినోత్సవం

**రేణిగుంట:** జాతీయ మామిడి దినోత్సవం సందర్భంగా బుధవారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో మామిడిలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, ఎల్‌నినోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం కె.వి.కె హెడ్ డా.ఎస్. శ్రీనివాసులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నేడు జరగబోయే కార్యక్రమంలో కలెక్టరు వెంకటేశ్వర్, రాస్ ప్రధాన కార్యదర్శి, కె.వి.కె ఛైర్మన్ డా.ఎస్.వెంకటరత్నం , ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, జిల్లా స్థాయి వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని ప్రస్తుతం మామిడిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు ఎల్‌నినో పరిస్థితులలో పంట నష్టం తగ్గించుకోవటానికి ఆహార, ఉద్యాన పంటలు, పశుపోషణలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతు ల గురించి అవగాహన కల్పిస్తారన్నారు.

22/07/2026 | Srikalahasti | Page : 11
Source : https://epaper.sakshi.com/

### ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి

## విశేష స్పందన



**తిరుపతి, జూలై 21 (చంద్రసేన) :** రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నేడు రేణిగుంట మండలం =. అగ్రహారం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పొదుపు సంఘాల సంచాలకులు శ్రీ నాగరాజు గారు మరియు కరకంబాడి బ్రాంచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.రవి వారి ఆదేశాల ప్రకారం రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం రాస్ ట్రస్ట్ మెంబర్ ూ. సుబ్బరత్నమ్మ గారి పర్యవేక్షణలో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఖఎఖ వెటర్నరీ డాక్టర్ అనూష గారు పశువులకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. మొత్తం 56 పశువులకు గాను, 24 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది, అలాగే 22 పశువులకు సాధారణ చికిత్సలు మరియు కట్టు ఇంజక్షన్లు 1 ఆవులకు వేయడం జరిగింది 9 ఆవులకు సులు పరీక్ష చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం 17 కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ట్రస్ట్ మెంబర్ సుబ్బరత్నమ్మ, రాస్ సిబ్బంది అన్బలగన్ ,రామానుజులు, శంకరయ్య, స్వాతి, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

